సాక్ష్యం అడిగి
బాధపడిన
అతడికి తెలిసిన
ఆ నిజం?

# తాళంచెవి

ఆరె
పద్మజా చౌదరి
కథ

హుస్సేన్‌సాగర్ అలల కదిలికను గమనిస్తుంటే కొద్దిగా తల తిరిగినట్లనిపించింది నాగభూషణానికి. మెల్లగా రోడ్డు దాటి అవతలి వైపునకు వెళ్లాడు. హుస్సేన్ సాగర్‌లో సూర్యుడు అస్తమించాక మున్సిపాలిటీ దీపాలు వెలిగాయి. లాన్‌లో చిన్నపిల్లలు గంతులు వేస్తున్నారు. దూరంగా కూర్చున్న ఆ పిల్లల తాలూకు పెద్దవాళ్ళు వాళ్ళనే గమనించుకుంటున్నారు.

రోడ్డు మీద ఎడతెగకుండా వెళ్తున్న వాహనాలు, వాటి తాలూకు శబ్దాలు అయినప్పటికీ... ఆ వాతావరణంలో ఏదో తెలియని ఆహ్లాదం.

నాగభూషణం శ్రీ శ్రీ విగ్రహం దగ్గర కూర్చుందాం అనుకున్నాడు. కానీ అప్పటికే అక్కడ ఎవరో తిష్ఠ వేశారు. ఇంకా వెనక్కు వెళ్ళి క్రొత్తగా వేసిన సిమెంట్ బెంచిమీద కూర్చున్నాడు. ప్రతి ఉదయం, సాయంత్రం వాక్ చేయటం, సాయంత్రం టాంక్‌బండ్ మీద కూర్చొని వెళ్లటం ఐదు సంవత్సరాలుగా నిత్యం సాగుతున్న కార్యక్రమం. భార్య పోయాక అతనికి మిగిలింది ఈ నడకలు మాత్రమే. అది తీసేస్తే అంతా యాంత్రిక జీవితం. పిల్లలు వాళ్ళ వాళ్ళ వ్యాపకాలలో బిజీగా వుంటారు. ఎప్పుడో తీరిక దొరికినప్పుడు గుర్తుకు వచ్చినప్పుడో ''హలో...నాన్నా'' అంటారు. మన సంతానమూ అంతే.

గతాన్ని నెమరువేసుకుంటున్న నాగభూషణం తన ప్రక్కన దబ్బుమన్న ధ్వనికి ఉలిక్కిపడి చూశాడు. అతని ప్రక్కనే ఓ ఆగంతకుడు కూలబడ్డాడు. ఆ కూలబడ్డ



ధోరణే తెలుపుతోంది 'డెస్పరేట్' మూడ్ లో ఉన్నాడని చాలా దూరం నడచిన వానిలా అలసిపోయి ఉన్నాడు.

నాగభూషణాన్ని చూసి పలుకరింపుగా నవ్వాలని ప్రయత్నించాడు. ఆ నవ్వులో అలసట సన్న రేఖలా అనిపిస్తోంది. నాగభూషణానికి అతని పట్ల ఆసక్తి కలిగింది.

"ఈ ఊరు కాదా?" అన్నాడు.

మనుష్యుల కోసం మాటల కోసం ముఖం వాచిన వారిలా ఉన్నాడా యువకుడు. అడిగిందే తడవుగా తన చరిత్ర మొత్తం ఏకరువుపెట్టాడు.

"మూడయ్యింది వచ్చేసరికి" అంటూ ప్రారంభించాడు.

"ఎ.పి ఎక్స్‌ప్రెస్ కొంచెం లేటయ్యింది దిగగానే పరాసరి హోటల్‌కి వెళ్ళను. అక్కడే నా అదృష్టం మడతపడింది."

"ఏమైంది?" అన్నాడు నాగభూషణం నొచ్చుకుంటూ.

"ఏం అవ్వకూడదో... అదే అయ్యింది"

పెద్దాయన సస్పెన్స్ భరించలేక పోయాడు.

"దొంగతనం జరిగిందా? అప్పుడప్పుడు హైదరాబాద్ హోటళ్ళలో అది జరుగుతుంటుంది. మరొకసారి ఇలాగే ఒక రచయిత్రి.

నాగభూషణాన్ని అతడు అడ్డుకున్నాడు. "అది జరిగినా బాగుండేది . పదిమంది సానుభూతి దక్కేది. పోలీసుల సహాయం అయినా దొరికేది. ఇప్పుడవేమీ దొరకవు. అంతకన్నా ఘోరం జరిగిపోయింది."

దొంగతనం కన్నా ఘోరం ఏం జరిగి ఉంటుందో నాగభూషణానికి తట్టలేదు. రకరకాలుగా ఊహించుకుని — "ఇంతకూ ఏ జరిగింది?" అన్నాడు.

ఆ యువకుడు గొంతు సవరించుకున్నాడు. "నా పేరు రవికుమార్ ఫ్రెండ్సు అంతా 'రవి' అంటారు. మీరూ అలావే పిలవండి. మా నాన్నగారు ఢిల్లీ ఎ.పి.గెస్టులో ఇంజనీరు. మాకిక్కడ దగ్గరి బంధువులెవ్వరూ లేరు. ఉన్నవాళ్ళతో నాకు ముఖపరిచయం అయినా లేదు.

అసలు నువ్వు ఇక్కడికి ఎందుకు వచ్చావు?

"రేపు నాకిక్కడ ఇంటర్వ్యూ ఉంది. 'శ్రీరాం ఇంజనీర్సు' కాల్ లెటరు పంపించారు. రేపు ఉదయానికి నేను వెళ్ళాలి. అందుకే ఈ రోజే దిగాను. రాగానే... ఇంతపనీ జరిగిపోయింది"

ఆ పిల్లవాడు గానీ ఏడుస్తున్నాడా అన్న అనుమానంతో పరీక్షగా చూశాడు నాగభూషణం. లిటరల్లీ ఏడ్వడంలేదుగానీ, ఆ భావం తాలూకు నీడలు అతని ముఖమండలాన్ని పూర్తిగా ఆక్రమించుకున్నాయి.

నాగభూషణానికి కడివెడు జాలి కల్గింది.

ఎన్నిసార్లు పలకరించినా అతడు విద్యావంతునిలా, సంస్కారవంతునిలా కనిపిస్తున్నాడు. వేషధారణబట్టి మంచికుటుంబానికి చెందని వ్యక్తిలా ఉన్నాడు. పైపెచ్చు మొదటి ఇంప్రెషన్ బాగా ఇవ్వగల అందం, విగ్రహం ఉన్నాయి. అన్నీ బాగానే వున్నాయి కానీ, అసలేం జరిగిందో తేల్చి చెప్పటం లేదు

ఈ సారి మాత్రం "ఏం జరిగింది?" అని అడగకుండా బెట్టుగా కూర్చున్నాడు నాగభూషణం.

"వెళ్ళగానే నాన్నగారు టెలిగ్రాం ఇవ్వమన్నారు. నాకిక్కడ వేరే పనులు ఉండటం వలన ఒకవారం రోజులు ఉండాల్సి వస్తుంది. నా హోటల్ అడ్రస్‌తో టెలిగ్రాం ఇద్దామని సూట్ కేసు అది గదిలో వేసి పోస్టాఫీసుకు

వెళ్ళాను''

ఒక్క క్షణం ఆగి దమ్ము తీసుకున్నాడు.

''టెలిగ్రాం ఫారం తీసుకొని నేనుండే హోటలు ఎడ్రస్ రాద్దాం అని నా పాకెట్ పర్సు తీయబోతే...''

ఇప్పుడిక నాగభూషణానికి ఏం జరిగిందో అర్ధమయ్యింది.

పాకెట్ ఎవరో కొట్టేశారు.

**''అంతేనా?''** అన్నాడు.

**రవి** అవునన్నట్లు తలకాయ ఊపాడు. అలా తల ఊపి చాలాసేపు ఏం మాట్లాడలేదు. అతని మౌనంలో నిజాయితీని అంచనా వేసే ప్రయత్నంలో నాగభూషణం.

ఇద్దరూ మౌన వస్త్రాన్ని ధరించి గంభీరంగా మునుల్లా ఉన్నారు. ఏ ఒక్కరూ ఆ నిశ్శబ్దాన్ని ఛేదించే ప్రయత్నంలో లేరు.

ఉండీ... ఉండీ నాగభూషణం అడిగాడు.

''అయితే ఇప్పుడేం చేద్దామనుకుంటున్నావు!''?

''ఇంత చిన్నదానికే హుస్సేన్ సాగర్‌లో దూకాలని లేదుగానీ... నాకు వేరే గత్యంతరం లేదు''

''గదిలో డబ్బులేమీ లేవా!''

''చిల్లి గవ్వకూడా''


నాగభూషణం రవికుమార్ చేతులకేసి చూశాడు. రిస్టువాచీ లేదు. వ్రేళ్ళకు ఉంగరాలు లేవు.

షర్టు జేబుకు మాత్రం పెన్ను తగిలించి ఉంది. అదైనా నాలుగు రూపాయల విలువ చేసే బాల్ పాయింటు. ఉన్నపళాన అతగాడి నెత్తిన పదిరూపాయలు పెడ్తే రూపాయి క్కూడా అమ్ముడుపోయేలా లేదు. అది పరిస్థితి''

విపత్కరంగానే ఉంది. నాగభూషణానికి కించిత్తు దయకలిగింది. అతని కష్టంలో తనకు తెలియకుండానే పాలు పంచుకున్నాడు.

అయినప్పటికీ—

సహజంగా ఉద్భవించే సందేహాలు ఆగన



ంటున్నాయి. అందుచేత సూటిగా నిర్మొహమాటంగా అడిగాను.

"మాయబ్బాయ్ ... ఇంటర్వ్యూకి వాచీ లేకుండా వచ్చారా?"?

నాగభూషణం ప్రశ్నకు రవికుమార్ ఏమాత్రం తడబడకుండా బదులిచ్చాడు.

"ఇక్కడి ఐదుగంటల ప్రయాణ బడలికను తీర్చుకోవడానికి రూంకి రాగానే స్నానం చేశాను. హాయిగా వుంటుందని ఈ లూజు పైజమా, లాల్చీ వేసుకున్నాను. మీరే చెప్పండి! ఆ మూడ్‌లో ఉన్న ఎవరికైనా వాచీలు, ఉంగరాలూ పెట్టుకోవాలనిపిస్తుందా? వాచి గదిలో ఉండిపోయింది. అయినా... ఇప్పుడు నేను..." ఏదో చెప్పబోయి విరమించుకున్నాడు.

"సూట్‌కేస్‌లో ఖరీదైన వస్తువులు ఏమైనా వున్నాయా?'?

"బట్టలు, పుస్తకాలు ఎవరు కొంటారు? అయినా... నేనిప్పుడు ఆ హోటల్‌కి ఎలా వెళ్తాను?"

"ఏం.. ఎందుకు వెళ్ళకూడదు"

"తాళం చెవి పోయింది కాబట్టి"

తుపాన్ వెలరేగిన సంద్రంలో ఇరుక్కుపోయిన నావికుడిని ఒడ్డునుండి చూసే వ్యక్తిలా చూశాడు. "ఏమిటో ఈ కాలం పిల్లలు. బ్రతకటం కూడా చేతకాదు" అనుకున్నాడు.

అతని ఆలోచనలు చదివేసినట్టు ముఖం చిన్నది చేసుకున్నాడు రవికుమార్. కుడి అరచేతిని చాపి ఎడం చూపుడు వేలితో చూపుతూ "ఇంతుందా కీ. పర్సులో పట్టకపోతే జేబులో వేసుకున్నాను." ఎడమ జేబుని చేత్తో తడుముకుంటూ చూపెట్టాడు.

"అదెలా పోయింది?'? అన్న ఆశ్చర్యాన్ని ప్రశ్నలో ఇముడ్చలేదు.

"అయినా తాళం చెవి దొరకకపోతే ఏం పోయింది? రిసెప్షన్‌లో ఇస్తే రావచ్చు కదా!"

"ఎందుకు రాకూడదు? రావచ్చును. నా కర్మ ఇలా రాసిపెట్టి ఉంటే అలా రాలేదు"

"ఇప్పుడేం నష్టం లేదు. హోటల్ వాళ్లదగ్గర డూప్లికేట్ ఉంటుంది. వాళ్ళిస్తార్లే' ' అనునయంగా అన్నాడు.

రవికుమార్ నిర్లిప్తంగా నవ్వాడు... పెద్ద వేదాంతిలా.

"అదీ అయిపోయింది. రిసెప్షన్‌లో డ్యూటీ ప్రతిసాయంత్రం నాలుగ్గంటలకు మారుతుందిట. ఆరోజు నాకు రూం ఇచ్చిన రిసెప్షనిస్టు రేపు ఉదయం ఎనిమిది గంటలక్కానీ డ్యూటీకి రాడు" అంటూ అలవాటు ప్రకారం టైంకోసం రిస్టుకేసి చూసుకొని "ప్చ్" అనుకున్నాడు.

"ఏడు" అన్నాడు నాగభూషణం.

రవి కదలకుండా కూర్చున్నాడు.

"తాళం చెవి ఎక్కడ పోయింది. ఎప్పుడు చూసుకున్నావు?"

ఒక వ్యక్తి ఒక సమయంలో ఇన్ని అవరోధాలు కలిగాయంటే నమ్మబుద్ధికావడం లేదు. కానీ రవికుమార్ వాలకం నమ్మకం కలిగిస్తోంది.

"ఇక్కడే పోయిందనుకుంటున్నాను' ఎందుకంటే పోస్టాఫీసు నుండి నేను సరాసరి

ఇక్కడికే వచ్చి కూర్చున్నాను... తెలిసిన వాళ్ళు ఎవరైనా కలిపిస్తారేమోనని చూచి... చూచి... విసుగెత్తి హోటల్‌కు వెళ్ళి చూసుకుంటే కీ లేదు. మళ్ళీ వచ్చాను. చీకటి పడేదాకా వెదికి... వెదికి... వేసారిపోయాక ఇలా వచ్చి కూర్చున్నాను.''

రెండు చేతులూ తల వెనుక పెట్టుకొని కూర్చున్నాడు. అతడు ఇంతవరకూ నాగభూషణానికి తనకథ, బాధ చెప్పుకున్నాడే తప్ప సహాయం కోరలేదు. అతనికి ప్రస్తుతం ఎవరో ఒకరి సహాయం కావాలి.

'విధి' అంటే ఇదే!

అన్ని ఇబ్బందులూ ఒకేసారి వచ్చాయి.


అవి ప్రాణాంతకం కాకపోవచ్చును కానీ, ఈ విపత్కర స్థితిని దాటాలంటే అతనికి ఎవరో ఒకరు చేయి అందించాల్సిందే. ఆ ఒక్కరు... ఫలానా అని ఎంచుకోగల పరిస్థితి అతనికి లేదు. అతడీ ప్రాంతానికి దాదాపు క్రొత్తవాడు. తెలిసిన వాళ్ళను కలుసుకోవడానికి కావలసిన పదార్థం అతని వద్ద లేదు.

నాగభూషణం సాలోచనగా చూశాడు. అతని చూపుల్లో లీలగా కదలాడుతున్న అనుమానం రవికుమార్ దృష్టిని దాటలేదు. అతడు దీర్ఘంగా నిట్టూర్చి 'ప్చ్' అనుకున్నాడు.

నాగభూషణం ఎటో చూడసాగాడు. రవికుమార్‌కి స్పష్టమైంది — అతని వల్ల తనకు సహాయం లభించకపోవడం లేదని అయినా చావని ఆశతో—

''నాకు తెలుసు ఎవ్వరూ నమ్మరని ముందే చెప్పాను కూడా'' అన్నాడు.

'ఒక్క మనిషికి... ఒకే రోజు ఇన్ని ఇబ్బందులు కలగటం విచిత్రంగా లేదూ! డబ్బులు పోగొట్టుకోవటం... వచ్చి ట్యాంక్ బండ్‌మీద కూర్చుని కీ పోగొట్టుకోవడం, అది చూచుకోకుండా హోటల్‌కెళ్ళడం, అక్కడ రిసెప్షనిస్టు మారటం, మళ్ళీ నడుచుకుంటూ వచ్చి ఇక్కడ వెతకటం... నాలాంటి ముసలాదు కనబడటం... ఏవిటో నయ్యా... అచ్చు కదలా ఉంది'' నాగభూష



## స్పెషల్స్!

సర్వర్‌ని పిలిచి అప్పారావ్ కాజువల్‌గా అడిగాడు ''మీ హోటల్లో స్పెషల్ టిఫిన్స్ ఏమున్నాయ్?''

''సగం కాలిన పెసరట్టు ఉడికీ ఉడకని ఇడ్లీ, ఈగలు పడ్డ సేమ్యా, ఇంకా...''

''...!?!''

—ఎం.డి.రియాజ్ పాషా (సామర్లకోట)

ణం తేల్చి పేరేశాడు. అందుకె అన్నాను — ఇదంతా నా ప్రారబ్ధం అని. మీరే కాదు ఎవరైనా అనుమానిస్తారు. అయినా పరిచయం లేని వాడిని నమ్మకూడదు కూడాను. నాకంటూ ఒక స్నేహితుడు ఇక్కడ ఉన్నా..

నా జేబులో ఒక వందరూపాయలు, మిగిలివున్నా ఇలా అనుమానాస్పద వ్యక్తిగా నిలిచేవాడిని కాను. ఇప్పుడు ఇంటికి వెళ్ళి గాం ఇవ్వడానికి డబ్బుల్లేవు. రూంకి డబ్బులంటే ఖాళీ చేసేప్పుడు కట్టవచ్చును. అంతవరకూ తినడానికి కావాలి కదా! ఈ హైదరాబాద్ రోడ్లమీద ఇలాంటి దిక్కులేని చావు రాసి పెట్టి ఉందని మా అమ్మకేం తెలుసు!''

అతని చివరి భావం నాగభూషణం సెంటిమెంట్ మీద బాగా పనిచేసింది. కొద్దిగా కదిలాడు.

''నీకు వందరూపాయలు కావాలి. అంతేగా? నేనిస్తాను...''

రవికుమార్ ముఖం దివిటీలా వెలిగిపోయింది. నాగభూషణం చేతిని గట్టిగా నొక్కి తనకు కలిగిన భావాన్ని ప్రకటించుకున్నాడు

''నాన్నగారు టి.ఎం.ఓ చేయగానే మీ డబ్బు మీకిచ్చేస్తాను'' అన్నాడు విజాయితీగా.

చెయ్యి తీసేసుకుంటూ '' అయితే ఒక షరతు'' అన్నాడు నాగభూషణం.

''ఎన్ని షరతులైనా పర్వాలేదు చెప్పండి'

ఇప్పటివరకూ నువ్వు చెప్పిన సంఘటనల్లో ఏ ఒక్కదానికైనా ప్రూఫ్ కావలి నాకు''

అతడేం అడుగుతాడో అర్థం కావడానికి రవికుమార్‌కు క్షణం కాలం వ్యవధి పట్టింది.

''ప్రూఫా?'' అన్నాడు లోగొంతుకతో

అప్రయత్నంగా అతని చేతులు పైజమా జేబుల్ని తడుముకున్నాయి.

ఏముందక్కడ? అంతా ఖాళీ!

''మధ్యాహ్నం నుండి ఇన్ని సంఘటనలు జరిగాయి కదా! ఏదో ఒక చిన్న సాక్ష్యం చాలు. నీకు వందరూపాయలు ఇవ్వడానికి నాకు అభ్యంతరం లేదు''

రవికుమార్ ముఖం పండిన టమోటాలా అయ్యింది. అవమానాన్ని అతడు సహించలేకపోయాడు.

''సర్! మిమ్మల్ని నేను డబ్బు అడగలేదు సహాయం కోరలేదు. పెద్దవాళ్ళుకదా అని బాధ చెప్పుకున్నాను. అదీ మీరడిగాకనే. అంతే! నన్ను దొంగలా చూసే అధికారం, అనుమానించే అర్హతా మీకు లేవు. అనుమానించబడే వ్యక్తిత్వం నాదికాదు. థాంక్యూ వెరీమచ్ ఫర్ యువర్ కైండ్‌నెస్.''

టక టకా చెప్పి చక చకా వెళ్ళిపోయాడు.,

నాగభూషణం అవాక్కయిపోయాడు. అప్రయత్నంగా కాలి వేళ్ళను నేలమీద రాయసాగాడు. దృష్టిమాత్రం దూరం అవుతున్న ఆ యువకుని మీదనే...

హఠాత్తుగా కదులుతున్న అతనికి బొటనవేలు ఆగింది. అదేమిటో తెలియకపోయినప్పటికీ గట్టి పదార్థం అని తెలుస్తోంది. ఒంగి చూశాడు.

నాగభూషణం విప్పిన చెప్పు క్రింద

సగం... బయటకు సగం కనిపిస్తోంది. నిస్పందేహంగా అది తాళం చెవి.

సంభ్రమంగా తీసుకుని చూశాడు. పాదువాటి తాళం చెవికి ప్లాస్టిక్ కార్డు జత చేసింది. దానిమీద 'హోటల్ బాలాజీ... రూం నెంబర్ 22' అని వ్రాసి వుంది.

ఆ తాళం చెవికోసి వెళ్ళిపోతున్న రవికుమార్‌కేసి మార్చి మార్చి చూశాడు. ఒక క్షణం వ్యర్థం అయిపోయింది. వెంటనే అతనికి కర్తవ్యం స్ఫురణకు వచ్చింది.

ఎలుగెత్తి "రవీ" అని పిలిచాడు.

ఆ ధ్వనిలో ఆప్యాయత ఆ వాతావరణమంతా నిండిపోయింది. వెనక్కి తిరిగి చూచిన రవికుమార్ నాగభూషణం సంజ్ఞను అర్థం చేసుకొని వెనక్కు తిరిగి వచ్చాడు.

"ఇదిగో... నీ కీ" అందించాడు.

రవికుమార్ కళ్ళు ఆనందంతో మెరిసిపోయాయి.

"ఇవిగో వందరూపాయలు. ఇదిగో నా ఎడ్రస్ ఉన్న కార్డు. నీకు దబ్బుగానే వీలైతె తెచ్చివ్వు. పోస్టులో పంపినా పర్వాలేదు. సారీ, నిన్ను అవమానించాను కదూ!"

"అనుమానించటం మీ కర్తవ్యం. ఇది ఇలా దొరకటం నా అదృష్టం. మిమ్మల్ని ఢిల్లీ తీసుకువెళ్ళి మా అమ్మకు చూపించాలని ఉంది. టి.ఎం.ఓ రాగానే స్వయంగా వచ్చి కలుస్తాను."

పదే పదే కృతజ్ఞతలు తెలుపుకొని రవికుమార్ వెళ్ళిపోయాడు. అతడు కనుమరుగయ్యే వరకూ చూచి, అతడెక్కిన ఆటో కదిలాక వెళ్ళి తన స్థానంలో కూర్చున్నాడు నాగభూషణం.

అతడికి ఆరోజు చాలా తృప్తిగా వుంది. ఈ ఆనందంలో సమయం గడచిపోవటం కూడా తెలియలేదు. ఒక్కొక్కరే తిరుగుముఖం పట్టారు. అంతవరకూ లాన్‌లో ఆడుకున్న పాప ఏదో కావాలని పేచీ పెడ్తోంది. బెలూన్లు, పల్లీలు, పాప్‌కార్న్ లాటివి అమ్ముకునే వారుకూడా తిరుగుముఖం పట్టారు.

## బ్రెయిన్‌లెస్ బేబీ!



అమెరికాలోని మియామి హాస్పిటల్‌లో అయిదారు నెలల క్రితం థెరిసా ఆన్ పియర్సన్ అనే స్త్రీకి మెదడు లేకుండా పాప పుట్టింది. పూర్తిగా మెదడు లేకపోయినా.. కొన్ని రోజులు బ్రతకడానికి సరిపడా కొన్ని మెదడు భాగాలు ఉండటంతో – పాప ఎలాగో చనిపోతుందని భావించి కనీసం మిగిలిన అవయవాల్ని అవసరమైన పిల్లలకు మార్చుదామనుకున్నారు డాక్టర్లు! అయితే కోర్టు మాత్రం ఆ బిడ్డకు ప్రాణం ఉండగా అవయవాలు మార్చకూడదని తీర్పు చెప్పింది! డాక్టర్లు అనుకున్నట్లే పదిరోజుల తర్వాత ఆ బిడ్డ చనిపోయింది!

— జూపిటర్

నాగభూషణం మెల్లగా లేచి చెప్పులు తొడుక్కుంటూ గమనించాడు అతడ్ని. వెన్నెల, విద్యుత్ దీపాల మిశ్రమ వెలుగులో అతని వయసు, రూపం స్పష్టంగా తెలుస్తున్నాయి. చూడగానే 'జంటిల్మెన్' అనిపించాడు.

వీడని ఏదో ఆశతో...

అదృష్టమైన వెలుగు నీడల్లో...

దేనికోసమో వెతుకుతున్నాడు.


వెళ్ళబోయినవాడల్లా ఆగి "దేనికోసమో వెతుకుతున్నట్లున్నారు" అన్నాడు నాగభూషణం.

అతని స్వభావం అది. ఎవరి ఇబ్బందినీ నిర్లక్ష్యం చేయడు.

"హోటల్ కీ అండీ, సాయంత్రం చల్లగాలి కోసం వచ్చాను. ఎప్పుడు పోయిందో చూసుకోలేదు. రిసెప్షన్‌లో డూప్లికేట్ ఇస్తారనుకోండి.... అయినా దొరుకుతుందేమోనని చూస్తున్నాను" అన్నాడు.

నాగభూషణం నిశ్చేష్టుడయ్యాడు.

*



డిజైన్: స్నేహసుధ (విశాఖపట్నం)